ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 1 | సంచిక: 358 | పేజీలు: 4 | వెల: రూ.3/- | బుధవారం 3 ఏప్రిల్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్




## ఎన్నికల వేళ బీజాపూర్‌లో భారీ ఎన్‌కౌంటర్

తొమ్మిది మంది మావోలు మృతి

2లో..



ఫోన్ ట్యాపింగ్

## ఆరోపణలు

హరీష్, కొత్త ప్రభాకర్‌లపై ఆరోపణలు

మెదక్ ఎంపి అభ్యర్థి రఘునందన్‌పై కేసు

2



కిషన్ రెడ్డితో

## ఒరిగిందేమీ లేదు

తెలంగాణకు ఆయన చేసింది శూన్యం

దానం నాగేందర్‌ను గెలిపించే బాధ్యత నాదే

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

2

# కేసీఆర్‌కు కరువు ఎప్పుడు వస్తుందో తెలియదా?

- వేలాది పుస్తకాలు చదివినా తెలియకపోవడం ఆశ్చర్యమే
- పదేళ్ల తరవాత కేసీఆర్‌కు రైతులు గుర్తుకు వచ్చారా
- చనిపోయిన రైతుల వివరాలు తెలియచేస్తే పరిహారం చెల్లిస్తాం
- పదేళ్ల కేసీఆర్ పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగింది
- ఫ్రస్టేషన్‌లో ఏమి మాట్లాడుతున్నాడో తెలియడం లేదు
- తుక్కుగూడ సభలో జాతీయ మేనిఫెస్టో విడుదల
- ఏర్పాట్లను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, ఏప్రిల్ 2 (ప్రభాత ఉదయం): వేలాది పుస్తకాలు చదివిన పెద్దమనిషి కెసిఆర్‌కు కరువు ఎలా వస్తుందో పుస్తకాల్లో చదవలేదా అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అయితే కరువు పేరుతో రైతుల వద్దకు వెళ్లడం ఆహ్వానించదగ్గ విషయమని అన్నారు. పదేళ్ల తరువాత కేసీఆర్‌కు రైతులు గుర్తుకు వచ్చారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ కరువు తెచ్చిందని అంటున్నారని, కరువు ఎలా వస్తుందో తెలియదా అని అన్నారు. అధికారం కోల్పోయిన ఫ్రస్టేషన్ లో కేసీఆర్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ పరిస్థితి చూసి సానుభూతి తెలియజేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ తెచ్చిన కరువు అని కేసీఆర్ అంటున్నారని .. వర్షాలు ఎప్పుడు పడ్డాయో చెప్పాలన్నారు. వేల పుస్తకాలు చదివిన కేసీఆర్ కు కరువు ఎప్పుడు వస్తుందో తెలియదా అని సీఎం ప్రశ్నించారు. తుక్కుగూడలో ఈనెల 6వ తేదీన ఏఐసీసీ భారీ బహిరంగ సభకు ఎలాన్ చేసిందని.. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ హాజరుకానున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మంగళవారం నాడు తుక్కుగూడ సభా ప్రాంగణాన్ని సీఎం రేవంత్‌రెడ్డితో పాటు చేవెళ్ల ఎంపీ

..మిగతా 2లో



ఎర్రబెల్లి, పల్లా రాజేశ్వర్ రెడ్డికి

# కడియం వార్నింగ్

హన్మకొండ, ఏప్రిల్ 2(ప్రభాత ఉదయం) బీఆర్ఎస్ నేతలకు, బీజేపీకి కాంగ్రెస్ నేత కడియం శ్రీహరి కౌంటరిచ్చారు. బీఆర్ఎస్ నేతలందరి చిట్టాలు తన వద్ద ఉన్నాయని అవి బయటపెడితే తట్టుకోలేరని వార్నింగ్ ఇచ్చారు.బీజేపీని అడ్డుకునే శక్తి కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందన్నారు. కాగా, కడియం శ్రీహరి మంగళవారం మీడియాతో మాట్లాడుతూ..'కాంగ్రెస్ పార్టీ మాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయను. నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. బీజేపీ.. సీబీఐ, ఈడీలను ప్రయోగించి నేతలను లొంగదీసుకునే ప్రయత్నం చేస్తోంది. బీజేపీలో చేరితే పునీతులవుతారు.. కాంగ్రెస్‌లో చేరితే విమర్శలు చేస్తారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ నాలుగు వందల సీట్లలో గెలిస్తే వారు రాజ్యాంగాన్నే మార్చేస్తారు. రిజర్వేషన్లను ఎత్తేసే ప్రమాదం ఉంది. ఇలాంటి నేపథ్యంలో బీజేపీ అప్రజాస్వామిక పద్ధతులను అడ్డుకోవాల్సి అవసరముంది. బీజేపీని అడ్డుకునే శక్తి కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉంది. ఎన్నికల్లో నన్ను గెలిపించిన విధంగానే, కావ్యను కూడా గెలిపించాలని కోరుతున్నాను. బీఆర్ఎస్‌ను వీడటం కొంత బాధగానే ఉంది. కేసీఆర్‌పై నాకు గౌరవం ఉంది. ప్రత్యేకంగా కేసీఆర్‌పై నేను ఎలాంటి విమర్శలు చేయదలుచుకోలేదు. చాలా మంది పార్టీలు మారుతున్నారు. పార్టీలు మారినా ఎవరిపై పార్టీ నేతలు స్పందించలేదు. కానీ, నాపై మాత్రం బీఆర్ఎస్ నేతలు తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నారు. కానీ, వారు మాట్లాడే పద్ధతి బాగోలేదు. జిల్లా స్థాయి నేతలు కూడా నాపై అనవసర కామెంట్స్ చేయడం కరెక్ట్ కాదు. ఎర్రబెల్లి దయాకర్ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదు. నిన్ను పాలకుర్తి ప్రజలే చీకొట్టారు. ఇలాంటి అహంకార మాటల వల్లే ఓడిపోయావు. ఇప్పటికైనా ఇలాంటి మాటలు తగ్గించుకుంటే మంచిది. బీఆర్ఎస్ ఇలాంటి దుస్థితికి రావడానికి కారణం పల్లా రాజేశ్వర్ రెడ్డి వంటి నేతలే కారణం. పల్లా వంటి వ్యక్తి నాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారు. నువ్వు చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపించని రోజునజనగామలో నిన్ను బట్టలు ఊడదీసి నిలుచోపెడతాను. ఇదే సమయంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి కిషన్‌కు కూడా వార్నింగ్ ఇచ్చారు. నిన్ను మానుకొండూరు ప్రజలు చిత్తుగా ఓడించారు. బుద్ధి లేకుండా అనవసర మాటలు ఇప్పుడు మాట్లాడుతున్నాడు. మీలాంటి అందరి చరిత్రలు నాకు తెలుసు. మీరు చేసిన దారుణాలు బయటపెడితే మీరు భరించలేరు, తట్టుకోలేరు' అంటూ వార్నింగ్ ఇచ్చారు.



# మల్కాజిగిరిలో బీజేపీతోనే మనకు పోటీ

కాంగ్రెస్ ఇక్కడ పోటీలో లేనట్లే

చేవెళ్లలో రిజెక్ట్ చేసిన అభ్యర్థిని పెట్టారు

మల్లారెడ్డి తలచకుంటే ఇక్కడ ఘనవిజయం సాధ్యం

నియోజకవర్గ స్థాయి సమీక్షలో వర్కింగ్ పెస్రిడెంట్ కేటీఆర్

మేడ్చల్ ఏప్రిల్ 2 (ప్రభాత ఉదయం): మల్కాజ్‌గిరి పార్లమెంట్‌లో మనకు పోటీ కాంగ్రెస్‌తో కాదు.. బీజేపీతోనే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. మనకు కాంగ్రెస్‌తో పోటీ లేదు. కేవలం డమ్మీ అభ్యర్థిని మన ప్రాంతంతో సంబంధం లేని వ్యక్తిని నిలబెట్టారు. చేవెళ్లలో రిజెక్ట్ చేస్తే ఇక్కడ బలవంతంగా నిలబెట్టారు. ఇక్కడ మనకు పోటీ బీజేపీతోనే అని కేటీఆర్ స్పష్టం చేశారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లను మళ్లీ జరగనివ్వొద్దని కేటీఆర్ సూచించారు. మేడ్చల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన మల్కాజ్‌రి పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. మేడ్చల్ అంటనే మాస్.. మల్లన్న మారి మాస్.. కేతక్క కూడా సూపర్. ఆమె మాట్లాడుతుంటే మరింత వినబుద్ది అవుతుంది. ఆమె మాట్లాడిన తర్వాత మాట్లాడాలంటే యాటకూర తిన్నాక తోటకూర తిన్నట్టు ఉంటది. మల్లా రెడ్డి మేడ్చల్‌కే పరిమితం కాకుండా.. రాష్ట్రమంతా తిరగాలి. మిగతా నియోజకవర్గాల్లో కూడా ఆయన గొంతు అవసరం అని కేటీఆర్ పేర్కొన్నారు. మల్లారెడ్డి ఎమ్మెల్యేగా, మంత్రిగా

..మిగతా 2లో

## ధరణిలో రెండు లక్షల కోట్ల

# కుంభకోణం

కేసీఆర్, కేటీఆర్ కనుసన్నల్లోనే వ్యవహారం

న్యాయవిచారణలో సీఎం రేవంత్ వెనకడుగు

బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ఆరోపణ



హైదరాబాద్, ఏప్రిల్ 2 (ప్రభాత ఉదయం): ధరణి పేరుతో కేసీఆర్ ప్రభుత్వం రెండు లక్షల కోట్ల కుంభకోణానికి పాల్పడిందని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ దందాలో రెవెన్యూ మంత్రిగా కేసీఆర్, ఐటీ మంత్రిగా కేటీఆర్ భాగస్వాములని ఆరోపించారు. ఈ కుంభకోణంపై రేవంత్ రెడ్డి సర్కారు ఎందుకు న్యాయవిచారణ చేయించడం

..మిగతా 2లో



2

కాంగ్రెస్‌ను నమ్మి

## మోసపోయిన రైతులు

రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

2లక్షల రుణమాఫీ ఏమయ్యిందో చెప్పాలి

కరీంనగర్ రైతుదీక్షలో ఎంపి బండి సంజయ్

# 400 సీట్లే లక్ష్యంగా బీజేపీ పావులు



విపక్ష పార్టీలకు ఊపిరి సల్పని విధంగా కేసులు

నిధులు లేక నీరసిస్తున్న కాంగ్రెస్ పార్టీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (ప్రభాత ఉదయం): సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో రాజకీయ పార్టీలు బిజీగా ఉన్నాయి. అధికారం కోసం ఎన్డీయే, ఇండియా కూటమి పోటీపడుతున్నాయి. వరుసగా మూడోసారి విజయం సాధించి.. హ్యాట్రిక్ కొట్టే లక్ష్యంతో బీజేపీ దూసుకెళ్తోంది. అడ్డుగా ఉన్న విపక్ష పార్టీలను బొక్కలో తోసే ప్రయత్నాలు మరోవైపు చురుకుగా సాగుతున్నాయి. కేజ్రీవాల్‌ను ఇప్పటికే లోపలేశారు. జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ కూడా ఊచలు లెక్కించేలా చేశారు. కాంగ్రెస్ మెడలు వంచి

..మిగతా 2లో

# కేసీఆర్‌కు కరువు ఎప్పుడు వస్తుందో తెలియదా?

**మొదటి పేజీ తరువాయి...**

అభ్యర్థి రంజిత్‌రెడ్డి, మంత్రులు పరిశీలించారు. సభ ఏర్పాట్లు, ఇతర అంశాలపై నిర్వాహకులకు సీఎం రేవంత్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ... కేసీఆర్ ప్రతిపక్ష నాయకుడిగా వందశాతం పనిచేయాలని, ఆయన చేసిన సూచనలను ప్రభుత్వం స్వీకరిస్తుందని తెలిపారు. 200 మంది రైతులు చనిపోయారని కేసీఆర్ అంటున్నారని.. నిజంగా చనిపోతే వివరాలు ఇస్తే నష్టపరిహార ఇచ్చి రైతులను అదుకుంటామని రేవంత్ ప్రకటించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ విధ్వంసానికి గురైందని ఆరోపించారు. కాంగ్రెస్ కు తెలంగాణ ప్రత్యేక స్థానం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తుక్కుగూడ జన జాతర సభకు ఖర్గే, రాహుల్, ప్రియాంక, ముఖ్య నేతలంతా వస్తున్నారని చెప్పారు. ఈ సభలో జాతీయ ఎన్నికల మేనిఫెస్టో రిలీజ్ చేస్తామని తెలిపారు. అదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు అందరూ హాజరై సభను విజయవంతం చేయాలని సీఎం కోరారు. గతంలో ఆరు గ్యారంటీలను తుక్కగూడ సభలోనే ఇచ్చామని.. అందులో 5 గ్యారెంటీలను అమలు చేశామన్నారు. తెలంగాణ నుంచి నేషనల్ మేనిఫెస్టో రిలీజ్ చేయడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ కు తెలంగాణ కంచుకోట అని నిరూపిస్తామన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే... రాష్ట్రానికి జరిగే మేలును ఈ సభ ద్వారా తెలియజేస్తామని చెప్పారు. ఈ సభలో మహిళలకు ప్రత్యేక సీట్లు ఏర్పాటు చేస్తామన్నారు. సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీలను తెలంగాణలో ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో.. ఎన్నికల కోడ్ రావడంతో పథకాలకు కొంత అంతరాయం కలిగిందని చెప్పారు. ఎన్నికల తర్వాత మిగతా హామీలను అమలు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పదేళ్ల తర్వాత అయినా మాజీ సీఎం కేసీఆర్ 'పొలం బాట' పట్టడం

సంతోషమని చెప్పారు. బీఆర్ఎస్ అధికారం కోల్పోయినందుకు,



కవిత జైలుకు పోయినందుకు కేసీఆర్‌ను చూస్తుంటే జాలి కలుగుతుందని అన్నారు. ఆయనకు ఏ సీజన్ ఎప్పుడు వస్తుందో తెలియదా అని ప్రశ్నించారు. కేసీఆర్ పాపాలతోనే ఈ కరువు పరిస్థితులు వచ్చాయని ఎద్దేవా చేశారు. ఆయనను పాపాల భైరవుడు అన్నా తక్కువేనని అన్నారు. ఆయన చేసిన పాపాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఖాతాలో వేయడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధును వేయడానికి 10 నెలల సమయం తీసుకుందని చెప్పారు. 65 లక్షల రైతుల ఖాతాలో తాము రైతుబంధు వేశామని.. మిగిలింది 4 లక్షల రైతులేనని ఎన్నికలు అయిపోగానే వీరికి కూడా రైతు బంధు వేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందని రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. కేసీఆర్ మొన్నటి పర్యటనలో జనరేటర్‌తో ప్రెస్‌మీట్ పెట్టి విద్యుత్ పోయిందని తమ ప్రభుత్వంపై నిందలు వేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తాము ఏదైనా కార్యక్రమానికి పిలుపునిస్తే తమను ఎక్కడికక్కడ అరెస్టులు చేశారని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో కేసీఆర్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.

తాము తలుచుకుంటే కేసీఆర్ బయటకు వెళ్లేవారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఖాతాలో రూ. 1500 కోట్లు ఉన్నాయని.. రైతులకు రూ.100 కోట్లు సహాయం చేయొచ్చు కదా అని చెప్పారు. ఎంపీ ఎన్నికల కోసమే కేసీఆర్ రైతులపై కపట ప్రేమ చూపుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి సెటైర్లు వేశారు. చనిపోయిన రైతుల వివరాలు ఇచ్చేందుకు కేసీఆర్‌కు 48 గంటల సమయం ఇస్తున్నానని అన్నారు. ఆ లోగా రైతుల వివరాలు ఇస్తే ఎన్నికల కోడ్ ముగియగానే రైతు కుటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. కేసీఆర్ న్యాయమైన సలహాలు, సూచనలు ఇస్తే అమలు చేస్తామని చెప్పారు. ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేశామని వివరించారు. తాము ఢిల్లీ వెళ్లిన ప్రతీసారి తెలంగాణ హక్కులు సాధిస్తున్నామని.. అందుకే అక్కడకు వెళుతున్నామని అన్నారు. కేసీఆర్ కుటుంబ దోపిడీ నుంచి రాష్ట్రాన్ని కాపాడి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నామని తెలిపారు. కేసీఆర్ పాపాల వల్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు పారిపోతున్నారని దెప్పిపొడిచారు. ఆ పార్టీ నేతలను కాపాడుకోవడానికి కేసీఆర్ డ్రామాలు ఆడుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ చెల్లని వెయ్యి రూపాయల నోటని ఎద్దేవా చేశారు. జూన్ 9వ తేదీ తర్వాత కేంద్రంలో ఇండియా కూటమి అధికారాన్ని కైవసం చేసుకుంటుందని అన్నారు. ఆ రోజే ఢిల్లీలోని రాంలీలా మైదానంలో ఇండియా కూటమి ప్రమాణ స్వీకారం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల కోడ్‌లో కొత్త పథకాలను అమలు చేయడానికి అవకాశం లేకుండా పోయిందని సీఎం రేవంత్ అన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని పథకాలను రాష్ట్రంలో అమలు చేసేలా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అన్ని సమస్యలు ఉన్నాయని నీళ్లు ఎత్తిపోయడం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. వేసవిలో నీటి సమస్యలు రాకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని... ఈ రెండు పార్టీలు లోక్‌సభ ఎన్నికల్లో కుట్రకు తెరదీశాయని అన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు

## హరీష్, కొత్త ప్రభాకర్‌లపై ఆరోపణలు

## మెదక్ ఎంపి అభ్యర్థి రఘునందన్‌పై కేసు

హైదరాబాద్, ఏప్రిల్ 2 (ప్రభాత ఉదయం): మెదక్ లోక్ సభ బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావుపై ఎఫ్ఐఆర్ నమోదయింది. బీఆర్ఎస్ నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆయనపై కేసు నమోదయింది. మాజీ మంత్రి హరీశ్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మెదక్ లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేశారు. ఈ మేరకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ రెండు రోజుల క్రితం ఫిర్యాదు చేశారు. హైదరాబాద్‌లోని ఈసీ కార్యాలయంలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఇటీవల సంగారెడ్డిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. తన పేరు తీస్తే గుడ్డలూడదీసి కొడతానంటూ మాజీ మంత్రి హరీష్, కొత్త ప్రభాకర్ రెడ్డి, వెంకట్రామిరెడ్డిలనుద్దేశించి కామెంట్ చేశారు. సంగారెడ్డి అంబేద్కర్ చౌరస్తాలో పండబెట్టి తొక్కుతానంటూ వార్నింగ్ ఇచ్చారు. ఎన్నికలయ్యేంత వరకు రఘునందన్ అనే పేరు తీయొద్దంటూ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఈ వ్యాఖ్యలపై పోలీసులకు ఫిర్యాదు చేశారు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో దుబ్బాక అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయారు రఘునందన్ రావు. ప్రస్తుతం మెదక్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా ఉన్నారు. ఇక కాంగ్రెస్ నుంచి నీలం మధు ముదిరాజ్, బీఆర్ఎస్ నుంచి మాజీ కలెక్టర్ వెంకట్రామిరెడ్డి పోటీ చేస్తున్నారు. ఇదిలావుంటే ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ మొదటి ముద్దాయిగా, హరీశ్ రావును రెండో ముద్దాయిగా చేర్చాలంటూ మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన రావు డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడిన ఆయన బీఆర్ఎస్ నేతలపై విమర్శలు గుప్పించారు. ట్యాపింగ్‌లో దేవుడిని కూడా వదిలిపెట్టలేదన్నారు. యాదగిరి గుట్ట దేవాలయాన్ని కట్టడానికి బంగారం దుకాణదారులను భయపెట్టినట్లు అనిపిస్తుందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌లో మొదటి ముద్దాయి కేసీఆర్, రెండో ముద్దాయి హరీశ్‌రావు, మూడో ముద్దాయిగా వెంకట రామిరెడ్డి, నాలుగో ముద్దాయిగా కేటీఆర్ పేరు చేర్చాలని డిమాండ్ చేశారు. మునుగోడు ఉప ఎన్నికలో మూడున్నర కోట్లు పట్టుకున్నా, రాజగోపాల్ రెడ్డి ఎందుకు ఫిర్యాదు చేయడం లేదని ప్రశ్నించారు. వివేక్ వెంకటస్వామి కూడా బాధితుడే కదా, మరి ఎందుకు ఫిర్యాదు చేయడం లేదని అడిగారు. ఎమ్మెల్సీ వెంకట రామిరెడ్డిని కొత్త వియ్యంకుడు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి కాపాడుతున్నారా అని ప్రశ్నించారు. తాను ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసు ఉన్నతాధికారులు ఎందుకు స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో స్టీఫెన్ రవీంద్ర చెప్పిన రూ.30 కోట్లు ఎక్కడికి పోయాయన్న ఆయన, రేవంత్ రెడ్డి నోటుకు ఓటు కేసు, ఫోన్ ట్యాపింగ్ కేసు వ్యవహారాన్ని పక్కన పెట్టి, మునుగోడు, దుబ్బాక ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని ఎందుకు ప్రస్తావిస్తున్నారని నిలదీశారు.



### ఎన్నికల వేళ బీజపూర్‌లో

# భారీ ఎన్‌కౌంటర్

## తొమ్మిది మంది మావోలు మృతి

బీజాపూర్, ఏప్రిల్2 (ప్రభాత ఉదయం): ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు, పోలీసులు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో దాదాపు తొమ్మిది మంది మావోయిస్టులు మరణించారు. మంగళవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో బీజాపూర్ జిల్లా కొర్చెలి అటవీ ప్రాంతంలోని లేంద్ర గ్రామ సమీపంలో అటవీ సిబ్బంది, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో తొమ్మిది మంది మావోయిస్టులు మృతిచెందగా.. పలువురు గాయపడినట్లు తెలుస్తోంది. జిల్లా రిజర్వ్ గార్డ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్), కమాండో బెటాలియన్ ఫర్ రిజల్యూట్ యాక్షన్ (కోబ్రా)కి చెందిన సిబ్బంది సంయుక్తంగా ఈ ఆపరేషన్ కోసం నిర్వహించారు. అటవీ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడినట్లు సమాచారం. ఈ క్రమంలో పారిపోవడానికి ప్రయత్నించిన నక్సల్స్‌పై పోలీస్ బలగాలు కాల్పులు జరిపాయి. దీంతో మావోలు కూడా ఎదురుకాల్పులు జరిపారు. ఈ క్రమంలో తొమ్మిది మంది మావోలు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. ఎన్‌కౌంటర్ తర్వాత ఘటనా స్థలంలో మెషిన్ గన్, మందుపాతరలు, ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, ఇతర ఆయుధాలతో సహా అనేక ఆటోమేటిక్ ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. కాగా బస్తర్ రీజియన్‌లో ఉన్న బీజాపూర్.. మావోయిస్టు కార్యకలాపాలకు కేంద్రంగా ఉంది. ఈ ఏడాది ఇప్పటివరకు బస్తర్ ప్రాంతంలో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో దాదాపు 41 మంది నక్సలైట్లు మరణించినట్లు ఓ పోలీస్ అధికారి మీడియాకు వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికలకు కొద్దిరోజుల ముందు ఈ ఎన్‌కౌంటర్ జరిగడం చర్చణీయాంశంగా మారింది. కాగా బస్తర్ లోక్‌సభ నియోజకవర్గంలో ఏప్రిల్ 19న తొలిదశ పోలింగ్ జరగనుంది. గత ఏడాది మార్చి నుంచి జూన్ వరకు బస్తర్ ప్రాంతంలోని భద్రతా దళాలపై పలుమార్లు నక్సల్స్ దాడులు జరిపారు. గత నెల బీజాపూర్‌లోని బాసగూడ ప్రాంతంలో భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు నక్సలైట్లు మరణించారు.

# కాంగ్రెస్‌ను నమ్మి మోసపోయిన రైతులు

### రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

### 2లక్షల రుణమాఫీ ఏమయ్యిందో చెప్పాలి

### కరీంనగర్ రైతుదీక్షలో ఎంపి బండి సంజయ్



కరీంనగర్, ఏప్రిల్ 2 (ప్రభాత ఉదయం): కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి ఓట్లేసిన రైతులను నట్టేట ముంచారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ విమర్శించారు. కరీంనగర్ లో ఆయన రైతు దీక్ష చేపట్టారు. వంద రోజుల్లో రైతు భరోసా కింద రైతులు, కౌలు రైతులకు ఎకరాకు రూ.15 వేలు ఇస్తానన్న హామీని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రూ.2 లక్షల రుణమాఫీ ఎందుకు అమలు చేయలేదని, పంట నష్టపోయిన రైతులకు పరిహారంలో జాప్యమెందుకని నిలదీశారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ఎండగట్టడంతో రైతులకు భరోసా ఇచ్చేందుకే 'రైతు దీక్ష' చేపట్టినట్లు చెప్పారు. కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో రైతులతో కలిసి బండి సంజయ్ 'రైతు దీక్ష' కొనసాగించారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నమ్మి ఓటేసిన రైతులు మోసపోయారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని చేతులెత్తేసిందన్నారు.కోట్లాది రూపాయల ప్రకటనలతో 6 గ్యారంటీలను అమలు చేసినట్లుగా ప్రచారం చేస్తున్నారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.15 వేలు ఎందుకు ఇవ్వడం లేదు?. రూ.2 లక్షల రుణమాఫీ ఎందుకు అమలు చేయడం లేదు?. వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామన్న హామీ ఏమైందని బండి సంజయ్ ప్రశ్నించారు. వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనయ్ వెంటనే బోనస్ ప్రకటించాలన్నారు. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా వడ్లన్నీ ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, సమగ్ర పంటల బీమా పథకాన్ని ఎందుకు తీసుకురాలేదు?. అకాల వర్షాలతో పంట నష్టపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. చేతికందిన పంట నీళ్లపాలైందన్నారు. అకాల వర్షాలకు రాలిపోయిన మామిడి పిందెలను, రాలిన వడ్ల కంకులను మీడియాకు చూపిస్తూ. సాగునీరు లేక పంట ఎండిపోయి రైతులు నష్టపోతున్నా ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని ఆవేధన వ్యక్తం చేశారు. ఎకరాకు రూ.10 వేల సాయం ప్రకటించిన ప్రభుత్వం ఇవ్వకుండా ఎందుకు జాప్యం చేస్తోందని, రైతులు కష్టాల్లో ఉన్నారని, రూ.10 వేల సాయం సరిపోదన్నారు. తక్షణమే ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం చెల్లించాల్సిందేనని,అట్లాగే రైతు భరోసా పేరుతో రైతులకు, కౌలు రైతులకు రూ.15 వేలు చెల్లించాల్సిందేనన్నారు.

### 400 సీట్లే లక్ష్యంగా

# బీజేపీ పావులు

**మొదటి పేజీ తరువాయి...**

ఐటి కేసులతో ముప్పుతిప్పలు పెడుతున్నారు. మరోవైపు కాంగ్రెస్‌కు ఈ ఎన్నికలు జీవన్మరణ సమస్యగా మారాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవకుంటే మరో ఐదేళ్లు ఆగాల్సి ఉంటుంది. విక్ష పార్టీలతో కలసి ఇండియా కూటమి ఏర్పాటు చేసినందున గెలుపు లక్ష్యంగా పోరాడుతోంది. అయితే నిధుల సమస్య కూడా తీవ్రంగా వెన్నాడుతోంది. వరుసగా మూడోసారి అధికారంలోకి రావడంతో పాటు.. 400 సీట్లను గెలుచుకోవాలనే లక్ష్యంతో బిజెపి వ్యూహాలను సిద్ధం చేస్తోంది. మరోవైపు ఓట్ల శాతాన్ని 50 శాతానికి పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. 400 సీట్లు వచ్చినా బీజేపీ 50 శాతం ఓట్లను సాధించగలదా అనేది రాజకీయవర్గాల్లో చర్చనీయాంశమైంది. 400 సీట్లు ఒక పార్టీ సాధించడం ప్రస్తుత పరిస్థితుల్లో అసాధ్యం గతంలో కాంగ్రెస్‌కు పోటీగా ఇతర పార్టీలు అంతగా ప్రభావం చూపించకపోవడంతో ఆ పార్టీ ఎక్కువ సీట్లతో అధికారాన్ని చేపట్టగలిగింది. అయితే దేశంలో 400కు పైగా సీట్లు గెలుచుకున్న కాంగ్రెస్ ఎప్పుడూ 50 శాతం ఓట్లు సాధించలేకపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో బీజేపీ తన లక్ష్యాన్ని ఎలా చేరుకోగలదా లేదా అనేది ఆసక్తి రేపుతోంది. స్వతంత్ర భారత దేశంలో ఇప్పటివరకు 17 సార్లు లోక్‌సభ ఎన్నికలు జరగాయి. 10 సార్లు మాత్రమే పూర్తి మెజారిటీతో ఒకే పార్టీ అధికారాన్ని చేజిక్కించుకోగలిగింది. కాంగ్రెస్ ఏడుసార్లు, బీజేపీ రెండుసార్లు, జనతా పార్టీ ఒకసారి పూర్తిస్థాయి మెజార్టీ సీట్లు గెలుపొందాయి. 7 సార్లు లోక్‌సభ ఎన్నికల్లో ఏ పార్టీకి పూర్తి మెజార్టీ రాలేదు. దేశంలో ఇప్పటి వరకు అత్యధిక సీట్లు, ఓట్లు 1984లో కాంగ్రెస్ పార్టీ సాధించింది. అదికూడా ఇందిర హత్యానంతరం రాజీవ్ పగ్గాలు చేపట్టినప్పుడు మాత్రమే సాధ్యం అయ్యింది. ఇందిరా గాంధీ హత్యానంతరం 1984లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 48.1 శాతం ఓట్లతో 415 సీట్లు గెలుచు కోగలిగింది. 415 సీట్లను గెలుచుకున్నప్పటికీ కాంగ్రెస్‌కు వచ్చిన ఓట్లు 50 శాతం దాటలేదు. ఇందిరా గాంధీ హత్య తర్వాత దేశంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ 48.1 శాతం ఓట్లతో 415 సీట్లు గెలుచు కోగలిగింది, ఇది ఇప్పటి వరకు అతిపెద్ద రికార్డు. కాంగ్రెస్ 7 సార్లు పూర్తి మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా ఒక్కసారి కూడా 50 శాతం ఓట్లు సాధించలేకపోయింది. ప్రస్తుతం బీజేపీ మాత్రం 2024 ఎన్నికల్లో 400 సీట్లు గెలవడమే కాకుండా 50 శాతం ఓట్లు సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2024 ఎన్నికల్లో తమ లక్ష్యాన్ని చేరుకునేందుకు బీజేపీ అన్ని విధాలా ప్రయత్నిస్తోంది. 50 శాతం ఓట్లు దాటాలంటే బీజేపీకి 2019 కంటే 12 శాతం అధికంగా ఓట్లు రావాలి. దీనికోసం ఉత్తరాది నుంచి దక్షిణాది వరకు చిన్న పార్టీలతో బీజేపీ చేతులు కలిపింది. ఇప్పటి వరకు ఉత్తరాదిలోనే అత్యధిక సీట్లు సాధించిన బిజెపి ఇప్పుడు దక్షిణాదిలో కూడా సీట్లు సాధించేలా పొత్తులకు శ్రీకారం చుట్టింది. అయోధ్యతో కొంత మార్పు వచ్చిందని భావిస్తోంది. ఈ ఎన్నికల్లో కమలం పార్టీ తన లక్ష్యాన్ని చేరుకుంటుందా లేదా అనేది జూన్4న తేలిపోనుంది.

# ధరణిలో రెండు లక్షల కోట్ల కుంభకోణం

**మొదటి పేజీ తరువాయి...**

లేదని ప్రశ్నించారు. గతంలో రాష్ట్రంలో 24 లక్షల ఎకరాల అసైన్డ్ భూమి ఉంటే ప్రస్తుతం అది ఆరు లక్షల ఎకరాలకు పడిపోయిందని, మిగతా 18 లక్షల ఎకరాల భూమి ఏమైందని ప్రశ్నించారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు విచారణ చేయించడం లేదన్నారు. 65 వేల ఎకరాల దేవాదాయ భూములు మాయమయ్యా యని చెప్పారు. తనకు మంత్రి పదవి ఇవ్వడానికి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సీఎం కాదన్నారు. పదేండ్లు కాంగ్రెస్ అధికారంలో లేకున్నా అదే పార్టీలో కొనసాగానని, తప్పని పరిస్థితుల్లోనే బయటికి వచ్చానని చెప్పారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి దిగిపోయారని, ప్రస్తుతం రేవంత్ రెడ్డి సర్కారు కూడా వారానికి రూ వెయ్యి కోట్ల అప్పు చేస్తోందని అన్నారు.

### కిషన్ రెడ్డితో

# ఒరిగిందేమీ లేదు

### తెలంగాణకు ఆయన చేసింది శూన్యం

### దానం నాగేందర్‌ను గెలిపించే బాధ్యత నాదే

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్, ఏప్రిల్ 2 (ప్రభాత ఉదయం): సికింద్రాబాద్ ఎంపిగా, మంత్రిగా తెలంగాణకు కిషన్ రెడ్డి చేసిందేమీ లేదని అందుకే రానున్న లోక్‌సభ ఎన్నికల్లో గెలుపు కాంగ్రెస్ పార్టీదేనని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. కిషన్ రెడ్డి ఈ దఫ గెలవడం అసాధ్యమని అన్నారు. బీఆర్ఎస్‌ది కుటుంబ పాలన అని అన్నారు. ఇదే సమయంలో కేంద్రమంత్రిగా ఉండి సికింద్రాబాద్‌కు కిషన్ రెడ్డి ఏం చేశారని ప్రశ్నించారు. సికింద్రాబాద్ ఎంపీగా దానం నాగేందర్‌ను గెలిపించడమే మా బాధ్యత అని వ్యాఖ్యలు చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంగళవారం తుక్కుగూడలో కాంగ్రెస్ బహిరంగ సభ ఏర్పాటుపై సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ..'సభకు 10 లక్షల మందిని తరలిస్తాం. ఏప్రిల్ ఎనిమిదో తేదీన నాంపల్లిలో ఫిరోజ్‌ఖాన్ ఆధ్వర్యంలో మరోసారి మీటింగ్ ఉంటుంది. బూత్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నాం. భువనగిరి, నల్లగొండలో ఖచ్చితంగా గెలుస్తాం. సికింద్రాబాద్‌లో కూడా దానం నాగేందర్‌ను గెలిపిస్తాం. దానం గెలుపు బాధ్యత మాదే. తెలంగాణలో పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో లేకపోయినా ఈసారి గెలిచాం.

బీఆర్ఎస్ పార్టీది కుటుంబ పాలన. మాజీ మంత్రి హరీష్‌రావు మాటలకు అర్థం లేదు. కేసీఆర్ చేసిన పాపాలకు వర్షాలు కూడా పడటం లేదు. కేసీఆర్ కేబుల్ బ్రిడ్జ్ వేసి హైదరాబాద్ అభివృద్ధి అంటున్నాడు. 40వేల కోట్లతో మూసి ప్రాజెక్టను ప్రక్షాళన చేసి అభివృద్ధి చేస్తాం. కేంద్రమంత్రిగా ఉండి



కిషన్‌రెడ్డి సికింద్రాబాద్‌ను పట్టించుకోలేదు. ఎలాంటి అభివృద్ధి చేయలేదు. కిషన్ రెడ్డి మతాల మధ్య గొడవలు పెట్టి గెలవాలని చూస్తున్నాడు. అది సాధ్యం కాదు. కాంగ్రెస్ కచ్చితంగా 14 సీట్లు గెలుస్తుంది' అని కామెంట్స్ చేశారు. దానం నాగేందర్ మాట్లాడుతూ..'సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానానికి కోమటిరెడ్డి ఇన్‌ఛార్జ్‌గా ఉన్నారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉన్నాను. రాబోయే ఎన్నికల్లో నేను గెలవడానికి అందరి సహకారం కావాలి. తుక్కుగూడ సభ విజయవంతం చేయడానికి సమావేశమయ్యాం' అని వ్యాఖ్యలు చేశారు.

# మల్కాజిగిరిలో బీజేపీతోనే మనకు పోటీ

**మొదటి పేజీ తరువాయి...**

సేవలందించి ఎన్నో రకాల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. ఆయన నియోజకవర్గంలో 10 మున్సిపాలిటీలు ఉంటే అన్నింటికి అన్ని గెలిచారు. అయితే గెలిచింది మల్లారెడ్డి అంటున్నారు కానీ గెలిపించింది మీరు. మీరు కష్టపడితేనే 10కి 10 గెలిచాం. ఎంతో కమిట్ మెంట్ ఉంటేనే ఇది సాధ్యమైంది. మేడ్చల్‌లో బీఆర్ఎస్ బలమేందో తెలిసిపోయిందని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సామాజిక సేవలు చేస్తూ మల్కాజ్‌గిరి పార్లమెంట్‌లోని ప్రజలతో కలిసి మెలిసి ఉన్నారు. బ్రహ్మాండంగా ఆయనకు సేవాగుణం ఉంది. వారిని కేసీఆర్ పిలిచి ఆశీర్వదించి అభ్యర్థిగా ప్రకటించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైనా కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. మందికి పుట్టిన బిడ్డలు మా బిడ్డలే అని చెప్పుకునే బాపతి రేవంత్ రెడ్డి అని కేటీఆర్ పేర్కొన్నారు.తూంకుంట నుంచి జేబీఎస్ వరకు, కండ్లకోయ నుంచి ప్యాట్నీ వరకు స్కైవే నిర్మిస్తామని, 100 ఎకరాలు రక్షణ భూములు ఇవ్వాలని ప్రధాని మోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులను కలిస్తే లాభం లేకుండా పోయింది. చివరకు గతేడాది ఆగస్టులో తెలుగు అధికారి గిరిధర్‌ను.. నేను మంత్రిగా, సీఎస్ శాంతి కుమారి వెళ్లి కలిసి స్కైవేలపై చర్చించాం. ఆయన పుణ్యమా అని మొన్న ఆర్డర్ బయటకు వచ్చింది. ఆ ఆర్డర్ బీజేపీ, కాంగ్రెస్ వల్ల ఏం రాలేదు. మందికి పుట్టిన బిడ్డలు మా బిడ్డలే అని చెప్పుకునే బాపతి రేవంత్ రెడ్డి. ఎందుకంటే.. 100 రోజుల్లో స్కైవే నిర్మాణాలకు ఆర్డర్ నేనే తెచ్చాను అని రేవంత్ రెడ్డి చెప్పుకుంటుండు. చెప్పుకునేందుకు ఇజ్జత్ ఉండాలి. కనీసం ఆలోచన ఉండాలి. ఒక ఫైల్ రావాలంటే నెలలు పడుతుంది. ఆగస్టులో పని అయిపోయింది. ఆ తర్వాత అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ఎన్నికల కోడ్ కారణంగా.. మొన్న ఆర్డర్ వచ్చింది. మీరు గెలుస్తరు అనుకోలేదు. మేం ఓడుతామని అనుకోలేదు. కానీ అదృష్టం బాగుండి రేవంత్ సీఎం అయ్యారు. కానీ పచ్చి అబద్దాలు ఆడుతున్నారు. నిన్న మొన్నటి దాకా బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అని ప్రచారం చేసిండు. కేంద్రంతో కేసీఆర్ పంచాయితీ పెట్టుకున్నాడు కాబట్టి స్కైవేలకు అనుమతి ఇవ్వలేదు.. నేను మంచిమాట చెబితే ఇచ్చారని రేవంత్ రెడ్డి డైలాగులు కొడుతున్నారు. కానీ వాస్తవం రేవంత్‌కు తెలుసు. కాగితం నీ చేతికొచ్చే వరకు నోటికొచ్చిన మాటలు మాట్లాడుతున్నావు అని రేవంత్‌పై



కేటీఆర్ ధ్వజమెత్తారు. మన గవర్నమెంట్ లో ఒక లక్షా 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. కానీ చెప్పడంలో ఫెయిలయ్యాం. కానీ ఇవాళ రేవంత్ రెడ్డి ఎల్‌బీ స్టేడియంలో మీటింగ్ పెట్టి మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చానని చెప్పుకుంటుండు. మరి నువ్వు వచ్చిన తర్వాత ఎన్నినోటిఫికేషన్లు ఇచ్చావు.. ఎన్ని పరీక్షలు పెట్టావు. కేసీఆర్ హయాంలో 30 వేల ఉద్యోగాలు ఇస్తే.. వాటికి కాగితాలు ఇచ్చి నేనే ఇచ్చానని చెప్పుకుంటున్నావు. ఇలా ఇచ్చి మందికి పుట్టిన బిడ్డలు మా బిడ్డలే అని చెప్పుకుంటుకున్నావు. కాంగ్రెసోళ్లు పచ్చి మోసగాళ్లు.. రెండు లక్షల ఉద్యోగాలు ఒకే ఏడాదిలో ఇస్తానని చెప్పాడు. తెలంగాణ పిల్లలు చైతన్యవంతులు అమాయకులు కాదు.. 30 వేల ఉద్యోగాలు నీ ఖాతాలోకి వేసుకునే ప్రయత్నం చేస్తున్నావు. అది కేసీఆర్ ఖాతాలోకి వెళ్తుంది. మాటిచ్చిన ప్రకారం రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు.

# రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి


అదనపు కలెక్టర్ వినతి పత్రం అందజేస్తున్న మాజీ మంత్రి సబితా రెడ్డి, తదితరులు


కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లా ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు

### అదన కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన మాజీ మంత్రి సబితా రెడ్డి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్2(ప్రభాత ఉదయం) కష్టాల్లో ఉన్న రైతన్నను ఆదుకోవాలని, ధాన్యానికి బోనస్ ఇవ్వాలని, రైతు భరోసాను అమలు చేయాలని,రెండు లక్షల రైతు ఋణమాఫీ చేయాలనీ డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా ఆడిషనల్ కలెక్టర్ కు మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ,ఇతర ప్రజాప్రతినిధుల బృందం వినతి పత్రం అందజేశారు.కరెంట్, నీళ్లు ఇవ్వక పోవడం కాంగ్రెస్ వైఫల్యం అని,ప్రకృతితో వచ్చిన కరువు కాదని,కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు అని ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.రైతులకు డిసెంబర్ 9 న రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఏప్రిల్ 9 వస్తున్న చేయలేదని,రైతు బంధును పెంచి,రైతు భరోసా గా ఇస్తామని చెప్పి పాత ఎకరాకు 5 వేలు కూడా ఇంకా పూర్తి స్థాయిలో ఇవ్వలేదని, విమర్శించారు. ధాన్యం క్వింటాలుకు 500 బోనస్ ఇస్తామని చెప్పిన విధంగా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ పిలుపు మేరకు రైతుల సమస్యల పరిష్కారానికి నిరసన దీక్షలు,ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అరికెపుడి గాంధీ ,ప్రకాష్ గౌడ్ ,యాదయ్య ,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి ,జడ్పీటీసీ జంగారెడ్డి ,ఇతర నాయకులు పాల్గొన్నారు.


మాజీ సీఎం కేసీఆర్ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మాజీ మంత్రి సబితా రెడ్డి, జిల్లా ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు

# మాజీ సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

### మాజీ మంత్రి సబితా రెడ్డి

### చేవెళ్ల ఫర్హా కళాశాల ఆవరణను పరిశీలించిన బృందం

చేవెళ్ల, ఏప్రిల్2(ప్రభాత ఉదయం) మాజీ సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు మాజీమంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం చేవెళ్ల ఫర్హా కళాశాల మైదానంలో ఈ నెల 13 న జరగనున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నికల బహిరంగ సభ ప్రాంగణాన్ని చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ , పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్సీలు వాణీదేవి ,ఎమ్మెల్యేలతో కలిసి ఈ సందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అసత్య వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిందని 100 రోజుల్లో ఆరు పథకాలు అమలు చేస్తామని ప్రగల్బాలు పలికి వదిలేసిందని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్తారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కాలే యాదయ్య ,అరికెపుడి గాంధీ ,ప్రకాష్ గౌడ్ ,మాజీ ఎమ్మెల్యే మహేశ్వర రెడ్డి, యువ నేత కార్తీక్ రెడ్డి ,ఇతర సీనియర్ నాయకులతో కలిసి పరిశీలించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.

# ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయి

### రంజాన్ ఉప వాస దీక్షలు, పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి : రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్


రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ తో పాటు పోలీస్ అధికారులను సన్మానిస్తున్న గోల్డెన్ హైట్స్ కాలనీ లోని గధా బేగ్ మజీదు కమిటీ ప్రతినిధులు


ఇఫ్తార్ విందులో పాల్గొన్న డీసీపీ చింతమనేని శ్రీనివాస్, తదితరులు


గదా బేగ్ మసీదు కమిటీ ప్రతినిధులు

బుద్వేల్, ఏప్రిల్2(ప్రభాత ఉదయం) : ఇఫ్తార్ విందు లు సోదర భావాన్ని పెంపొందిస్తాయని రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ గోల్డెన్ హైట్స్ కాలనీ లో గల గదా బేగ్ మసీదు కమిటీ అధ్యక్షుడు సయ్యద్ హిదాయాతుల్లా షఫీ అధ్యక్షతన సోమవారం రాత్రి జరిగిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మసీదు కమిటీ ఆధ్వర్యంలో డీసీపీ సీహెచ్ శ్రీనివాస్ , ఏసీపీ టి శ్రీనివాస్, ఇన్ స్పెక్టర్ బి నాగేంద్రబాబు, ఎస్సై మౌనిక లను ఘనంగా సన్మానించారు . అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో గాస్పల్ ట్రంపెట్స్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు రెవరెండ్ డాక్టర్ జి విజయభూషణం , పాస్టర్ ఫ్యాట్రిక్ లు పాల్గొన్నారు. కార్యక్రమంలో పిస్తా హౌస్ యజమాని మాజీద్ భాయ్, ఎస్ వీ ఇంటర్నేషనల్ స్కూల్ నిర్వాహకులు సయ్యద్ వికార్, మసీదు కమిటీ ప్రధాన కార్యదర్శి, అహ్మద్ నగర్ కార్పొరేటర్ సర్ఫరాజ్ సిద్ధికి , సాజిద్ పటేల్ తో పాటు పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

### మర్యాదపూర్వకంగా బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి

# కామ్య మల్లేష్‌ను కలిసిన రాజేంద్రనగర్ నాయకులు


భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌కు తిరుపతి ప్రసాదం అందజేస్తున్న మాజీ కౌన్సిలర్ వెంకటేష్

రాజేంద్రనగర్,ఏప్రిల్ 02 (ప్రభాత ఉదయం) భువనగిరి బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కామ్య మల్లేష్ ను మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ నాయకులు మర్యాదగాపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు.బాబుల్ రెడ్డి నగర్ మాజీ కౌన్సిలర్ వెంకటేష్ కురుమ ఆధ్వర్యంలో రాష్ట్ర కురుమ సంఘం యువజన అధ్యక్షులు అరుణ్ కుమార్ కురుమ,అడికె అర్జున్ కురుమ, మంగ వెంకటేష్ కురుమ,గొరిగె మల్లేష్,బీరప్ప కురుమలు క్యామా మల్లేష్ ను కలిసి తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ప్రసాదం అందించారు. సందర్భంగా తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతోపాటు బీరప్ప దేవుడు,బీరలింగేశ్వర స్వామి కొమురెల్లి మల్లన్న ఆశీస్సులతోటి భారీ మెజార్టీతోటి గెలవాలని ఆకాంక్షించారు.



# అక్రమ నీటి వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలి

రాజేంద్రనగర్, ఏప్రిల్ 2 (ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి లో జనావాసాల మధ్య అక్రమంగా బోర్లు వేసి నీటి వ్యాపారం చేస్తున్నారని దీంతో తాము నీటి సమస్య ఎదుర్కోవాల్సి వస్తుందని వెంటనే అరికట్టాలని తీర్థ అపార్ట్మెంట్ నివాసితులు రాజేంద్రనగర్ తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. నీటి వ్యాపారాలు అక్రమంగా బోర్లు వేసి భూగర్భ జలాలను తోడుతున్నారని దీంతో తమ కోర్లు ఎండిపోతున్నాయని కారణంగా అమ్మకు నీటి సమస్య తలెత్తుతుందని ప్రతిపత్రంలో పేర్కొన్నారు. అక్రమ నీటి వ్యాపారాన్ని అరికట్టకపోతే భవిష్యత్తులో తమకు నీటి సమస్య తీవ్రంగా ఉ ఒడే ప్రమాదంగా ఉంటుందని రెవెన్యూ అధికారులకు వివరించారు. నీటి వ్యాపారస్తులపై వాల్టా చట్టం ప్రయోగించి కఠినంగా శిక్షించాలన్నారు.

# రాష్ట్రీయ కళామంచ్ సింగిడి- 2024 గోడపత్రికలు ఆవిష్కరణ



గద్వాల,ఏప్రిల్2(ప్రభాత ఉదయం)అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రీయ కళామంచ్ - సింగిడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గద్వాల్ జిల్లా కన్వీనర్ సురేష్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎంఎఎల్ డి కళాశాలలో రాష్ట్రీయ కళామంచ్ "సింగిడి" -2024 గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 20,21 తేదిలలో ఉ స్మానియా యూనివర్సిటీ వేదికగా రాష్ట్రీయ కళామంచ్ "సింగిడి"- 2024 పేరుతో విద్యార్థులకు సాంస్కృతిక పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు వారి కళని ప్రపంచానికి పరిచయం చేసేందుకు రాష్ట్రీయ కళామంచ్ "సింగిడి"-2024 పేరుతో విద్యార్థుల ముందుకు తీసుక రావడం జరుగుతుందని అన్నారు. కళాకారులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ కలంధర్ బాష, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీపతి నాయుడు, రాష్ట్రీయ కళామంచ్ ప్రాంత ప్రముఖ్ కరుణాకర్, అధ్యాపకులు, నరేష్,గణేష్, శివప్రసాద్, శేఖర్, గోవింద్, విద్యార్థులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఓటింగ్ శాతం పెంచేందుకు నడుం కట్టిన ఫోరం ఫర్ ఐటీ ఎంప్లాయిస్ సంస్థ



హైదరాబాద్,ఏప్రిల్ 02 (ప్రభాత ఉదయం) హైదరాబాద్ మహానగరంలో ఓటింగ్ శాతం పెంచేందుకు ఐటీ ఉద్యోగులు నడుం బిగించారు. ఫోరం ఫర్ ఐటీ ఎంప్లాయిస్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అవగాహనకు సంబంధించిన వాల్ పోస్టర్ ను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ...ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు పూనుకున్న సంస్థ సభ్యులను అభినందించారు.నగరంతో పాటూ శివారు ప్రాంతాల్లోని ఐటీ కంపెనీలు,గేటెడ్ కమ్యూనిటీలు,నివాస సముదాయాల్లోని ప్రజలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహణ కల్పించలన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర శర్మ,రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్,ఫోరం ఫర్ ఐటీ ఎంప్లాయిస్ ప్రెసిడెంట్ చుట్టారి వినోద్ కుమార్, నాయకులు బాతూరి శ్రీరామ్,అవినీకాంత్ పాండే, కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న బిజెపి


బండ్లగూడలో ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి


ఇంటింటికి తిరుగుతూ కమలం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న బొక్క బాల్ రెడ్డి

### అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ఇంటింటికి ప్రచారం
### కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కమలం గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న నాయకులు
### బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలవాలని బొక్క బాల్ రెడ్డి ఇంటింటి ప్రచారం

రాజేంద్రనగర్, ఏప్రిల్ 2 (ప్రభాత ఉదయం) చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ ప్రచారంలో ముందు ఉంటూ దూసుకుపోతోంది. బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి నియోజకవర్గంలోని పట్టణ గ్రామీణ ప్రాంతాలలో జోరుగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను కమలం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. మంగళవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి నాయకులు బండ్లగూడ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలో బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి, కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను కమలం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఆరే మైసమ్మ తల్లి ఆశీర్వాదంతో బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిజెపిని గెలిపిస్తే భారతదేశం అభివృద్ధి పథకంలో ముందుంటుందని నరేంద్ర మోడీ ని విశ్వ గురువుగా చూడాలని తెలంగాణలో, ఎక్కువ సీట్లు బిజెపి గెలుస్తుందని ప్రతి ఒక్కరూ బిజెపికి ఓటు వేసి గెలిపిస్తామని ప్రజలు ఆసక్తి కనపరుస్తున్నారన్నారు. ప్రజల ఆశీర్వాదం చాలా బాగుంది చేవెళ్లలో బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు లో మాత్రం అనుమానం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రేమ్ రాజ్, అంజన్ కుమార్, మల్లారెడ్డి, వై శ్రీధర్, మహాలింగం, మురళీధర్ రెడ్డి, జనార్దన్, మధుసూదన్ రెడ్డి, మహేష్ యాదవ్, ఎస్ మల్లారెడ్డి ,విజయ్ బిక్షపతి యాదవ్ , రాజ్ పాల్ రెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలవాలని బొక్క బాల్ రెడ్డి ఇంటింటి ప్రచారం

ఈరోజు భారతీయ జనతా పార్టీ చేవెళ్ల పార్లమెంటు,లో రాజేంద్రనగర్ ,అసెంబ్లీ, బండ్లగూడ, మున్సిపాలిటీ కార్పొరేషన్, ప్రచారం ప్రారంభించడం జరిగింది అమ్మ, ఆర మైసమ్మ తల్లి. ఆశీర్వాదంతో మొదటి రోజు ప్రారంభించాం బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. బిజెపిని గెలిపిస్తే భారతదేశం అభివృద్ధి పథకంలో ముందుంటుందని నరేంద్ర మోడీ, గారిని విశ్వ గురువుగా చూడాలని తెలంగాణలో, ఎక్కువ సీట్లు బిజెపి గెలుస్తుందని ప్రతి ఒక్కరూ బిజెపికి గెలిపిస్తాం అని చెప్తున్నారు ప్రజల ఆశీర్వాదం చానా బాగుంది చేవెళ్లలో బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు పక్క ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు డాక్టర్ ప్రేమ్. రాజ్ అంజన్ కుమార్, తోకల శ్రీనివాసరెడ్డి, మల్లారెడ్డి, వై శ్రీధర్, మాలింగం, మురళీధర్ రెడ్డి జనార్దన్, మధుసూదన్ రెడి మహేష్ యాదవ్, ఎస్ మల్లారెడ్డి ,విజయ్ బిక్షపతి యాదవ్ , రాజ్ పాల్ రెడ్డి, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య విలువలు కాపాడుతూ ఎన్నికల్లో జరుగుతున్న అవినీతిని వెలికితీసేందుకు కృషి చేయాలి

## మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి



కూకట్‌పల్లి, ఏప్రిల్ 2 (ప్రభాత ఉదయం) జర్నలిస్టులు ప్రజాస్వామ్య విలువలు కాపాడుతూ ఎన్నికల్లో జరుగుతున్న అవినీతిని వెలికితీసేందుకు కృషి చేయాలని మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూ- ఐజేయూ), మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఏ.ఎస్.రావు నగర్ లోని డాక్టర్. హెూమీ. జే.బాబా హాలులో ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఓటు హక్కు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఆయనతో పాటు ఈ సదస్సుకు గౌరవ అతిథిగా తెలుగు రాష్ట్రాల ఎన్నికల నిఘా వేదిక కన్వీనర్ వి.వి.రావు, ఆత్మీయ అతిథిగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విరాహత్ అలీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోతె వెంకట్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రవీందర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గడ్డమీద బాలరాజు, దొంతుల వెంకట్రామ్ రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు, మేడ్చల్ జిల్లా జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వి.వి.రావు మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తితో డాక్టర్. బీ.ఆర్. అంబేడ్కర్ జర్నలిస్టుల పాత్రపై ఆనాడే తెలిపారన్నారు. ప్రజా చైతన్యంకోసం పనిచేస్తున్న ప్రతీ ఒక్కరూ గొప్పవారేనన్నారు. అందులో జర్నలిస్టుల పాత్ర ఎంతో విలువైనదన్నారు. ప్రజాస్వామ్యానికి మూలం స్వేచ్ఛను ముందుకు తీసుకెళ్లేందుకు జర్నలిస్టుల కృషి మరువలేనిదన్నారు. ఎన్నికలు ప్రజాస్వామ్యానికి మూలమైతే దాని విలువను కాపాడటంలో ప్రజలు వెనకబడిపోయారన్నారు. ఇన్ని సంవత్సరాలైనా ఎన్నికల కమిషన్ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిపే ప్రక్రియ లేకపోవడం దారుణమన్నారు. మునుగోడులో ఓటుకు 5000, 10000 వెలు ఇచ్చారని, ఎలాంటి సమాజంలో ఎన్నికలు జరుగుతున్నాయో ఊహించుకుంటే భయమేస్తుందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం, అత్యధికంగా యువత ఉన్న దేశంలో ప్రజా చైతన్యం ఏమైపోయిందని ప్రశ్నించారు. ఈ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేసిన ఓటరు చైతన్యం క్షేత్రస్థాయిలో పనిచేయడంలేదన్నారు. మానవ మనుగడలో ప్రజలని చైతన్యం చేసేంతవరకు జర్నలిజం చనిపోదని నిరంతరం ప్రజల్ని చైతన్యం చేస్తూ నిబద్ధతతో వార్తా కథనాలు రాసినప్పుడే నిజమైన జర్నలిజం మనగలుగుతుందన్నారు. ఈవీఎం మూలాలు, పోలింగ్ బూతులలో సమస్యలపై ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఈవీఎమ్ లపై ఓటరుకు, అభ్యర్థికి నమ్మకం కలగాలని తెలిపారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఇచ్చిన అమలు చేసిన హామీలు, యూటర్న్ తీసుకున్న అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేది జర్నలిస్టులు మాత్రమే అన్నారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... స్వతంత్ర భారత దేశంలో అమెరికా కంటే ముందే భారతదేశం ప్రజలకు ఓటు హక్కును కల్పించిందన్నారు. ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తున్నారని అన్నివర్గాల ప్రజల నుండి అభిప్రాయం వస్తుందన్నారు. ఈనాడు ఎన్నికల్లో నిలబడాలంటే డబ్బైనా ఉండాలి లేదా బెదిరించడం రావాలనే చందంగా మారిందన్నారు. ఇది మారాలని నిజంగా ప్రజలకు సేవ చేసే వారే ఎన్నికల్లో పోటీ చేసే రోజులు రావాలన్నారు. విలేకరులపై, జర్నలిస్టులపై దాడులేమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పొందుపరచపోయినా మీడియాది నాలుగో(ఫోర్త్ ఎస్టేట్) అంగమని అన్నారు. మీడియాను రాజ్యాంగంలో బంధించకూడదని అంబేద్కర్ అన్నారని తెలిపారు. సమాజాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్న, సమాజానికి సమాచారం అందించే వ్యక్తులే జర్నలిస్టులు అన్నారు. పత్రికకి కళ్ళు, చెవులు, విలేకరులన్నారు. ప్రజా ప్రయోజనాన్ని నెరవేర్చేది మీడియా అన్నారు. ఎన్నికల్లో ఖర్చుపై ఎన్నికల సంఘం విధించిన నిబంధనకు లోబడి ఎన్నికలు జరగడం లేదని అభ్యర్థులు ఎన్నికల్లో విజయం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు. జర్నలిస్టులు రాజకీయ అవినీతి అక్రమాలపై ఏదో ఒక రూపంలో వ్యక్తం చేయలేకపోతే ప్రజాస్వామ్యానికి నష్టం చేకూరుతుందన్నారు. రాబోయే కాలంలో ఎన్నికల్లో పోటీ చేయాలంటే ధనవంతులు, డబ్బున్నవారే చేస్తారని ప్రజా సేవచేయాలనే మంచివారికి అవకాశం లేదని తెలిపారు. వాట్సాప్ 2019 ఎన్నికల్లో ఎక్కువ బాగం మిస్యూజ్ చేయడానికే పనికి వచ్చిందన్నారు. ఇప్పుడు కొత్తగా ఏఐ వ్యవస్థ వచ్చిందన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వ్యవస్థ వల్ల కొంత కాలం తర్వాత మీడియా కార్యాలయాల్లో డెస్కులు ఉండవని, యాంకర్లు, వాయిస్ ఓవర్ ఆర్టిస్టులు ఉండరని తెలిపారు. మనం కూడా టెక్నాలజీని అందిపుచ్చుకొని ముందుకు నడవాలని సూచించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ ప్రజల విశ్వాసాన్ని చూరగొని ఎన్నికల్లో జరుగుతున్న అవినీతిని వెలికితీయాలని కోరారు. ప్రజలు, ఓటర్లు, విద్యావంతులు, ఉపాధ్యాయులు డబ్బులు తీసుకుని ఓటు వేయడం సిగ్గుచేటన్నారు. ఈ సందర్భంగా కె.విరాహత్ అలీ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కులు, సంక్షేమానికి ఆనాటి ఏపీయూడబ్ల్యూజే ఈనాటి టీయూడబ్ల్యూజే(ఐజేయూ) దశాబ్దాలుగా పోరాడుతుందని తెలిపారు. నేడు పుట్టగొడుగుల్లా జర్నలిస్టు సంఘాలు పుట్టుకొస్తున్నా జర్నలిస్టుల కోసం పోరాడే విశ్వసనీయ సంఘం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మాత్రమేనన్నారు. జర్నలిస్టులకు, ఇళ్ల స్థలాలు, హెల్త్ ఇన్సూరెన్స్, అక్రిడిటేషన్ కార్డులు సాధించిన ఘనత టీయూడబ్ల్యూజే(ఐజేయూ) కు దక్కుతుందన్నారు. ఒకప్పుడు తులసి వనంలో గంజాయి మొక్కల్లాగ అక్కడక్కడ నకిలీ జర్నలిస్టులు ఉండేవారని, ఇప్పుడు గంజాయిని తులసి మొక్కలలాగా జర్నలిస్టులు తయారయ్యారన్నారు. కలుపు మొక్కలనుఏరివేసి జర్నలిస్టు విలువలను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా టీయూడబ్ల్యూజే అధ్యక్ష కార్యదర్శులు గడ్డమీద బాలరాజు, దొంతుల వెంకట్రాంరెడ్డిలు మాట్లాడుతూ జిల్లా జర్నలిస్టులు త్వరలోనే శుభవార్త వినబోతున్నారని తెలిపారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, పట్టాలు, హెల్త్ ఇన్సూరెన్స్ తదితర సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని దీనిపై ఇప్పటికే మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి విన్నవించామన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించారని, ఎన్నికల తర్వాత శుభవార్త వింటారని అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జర్నలిస్టుల డైరీని ఆవిష్కరించారు. నూతనంగా మీడియా అకాడమీ చైర్మన్ గా భాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ రెడ్డిని మేడ్చల్ జిల్లా జర్నలిస్టులు సత్కరించుకున్నారు. అనంతరం మేడ్చల్ జిల్లా జర్నలిస్టులకు గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లాకు చెందిన జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి స్ఫూర్తిగా నిలిచిన వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

## కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

కూకట్‌పల్లి, ఏప్రిల్ 2 (ప్రభాత ఉదయం) బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కార్యాలయంలో పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ వీరత్వానికి, పరాక్రమానికి ప్రతీక అని అన్నారు. సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి స్ఫూర్తిగా నిలిచిన సర్వాయి పాపన్న వీరగాథను పాపన్న వర్ధంతి సందర్భంగా స్మరించుకున్నారు. ఆనాటి సమాజంలో నెలకొన్న నిరంకుశ రాజరిక పోకడలకు వ్యతిరేకంగా సబ్బండ వర్గాలను ఏకం చేసి, పాపన్న పోరాడిన తీరు గొప్పదని గుర్తు చేశారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, శివరాజ్ గౌడ్, పాండుగౌడ్, పోశెట్టిగౌడ్, రాములుగౌడ్, వెంకటేష్ గౌడ్, భాస్కర్, బాలస్వామి, యాదగిరి, యం. రాజు, మల్లేష్, మోజెస్, ఎచ్.మహేష్, సంతోష్, ఉమేష్, రవీందర్, నాగరాజు, సాయి, రాధాకృష్ణ గౌడ్, శ్రీను గౌడ్, కార్తీక్ గౌడ్, వినిత్ గౌడ్, బాలస్వామి సాగర్, రాజ్యలక్ష్మి, పుట్టం దేవి, స్వప్న, నిర్మలమ్మ, బి.లక్ష్మీ, సరిత, లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.



# కరెంటు స్తంభానికి వైర్లు బిగించాలని ఏఈ శరత్‌కు వినతి పత్రం అందించిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి

కూకట్‌పల్లి, ఏప్రిల్ 2 (ప్రభాత ఉదయం) శేరిలింగంపల్లి నియోజక వర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ రోడ్ నెంబర్ 8 బి బ్లాక్ లో గత ఐదు నెలల క్రితం కొత్త పోలు(స్తంభం) వేసిన సంగతి తెలిసిందే. కాగా కేబుల్ అందుబాటులో లేకపోవడంతో సకాలంలో పూర్తి కాలేదని, దాన్ని త్వరిత గతిన పూర్తి చేసి పక్కన ఉన్న స్తంభం పై లోడ్ లేకుండా చేయాలని ఏ ఈ శరత్ బాబు కు పాపిరెడ్డి నగర్ కాంటేస్టడ్ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి వినతి పత్రం అందించారు. వెంటనే సానుకూలంగా స్పందించిన ఏఈ శరత్ బాబు త్వరిత గతిన కేబుల్ వైర్ ను బిగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి సీనియర్ నాయకుడు ఈరెడ్డి దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# బీఎస్పీ రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షుడుగా మల్ల గళ్ళ యాదగిరి



మల్లగళ్ల యాదగిరి కి నియామక పత్రాన్ని అందచేస్తున్న పానుగంటి ప్రవీణ్ కుమార్, ఆదిరాల శ్రీనివాస్



జగ్గ దామోదర్ రావు కు నియామక పత్రాన్ని అందచేస్తున్న పానుగంటి ప్రవీణ్ కుమార్

బుద్వేల్, ఏప్రిల్2(ప్రభాత ఉదయం) : బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పి) రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షునిగా శంషాబాద్ మండలం సిద్ధాంతి కి చెందిన మల్ల గళ్ళ యాదగిరి నియమితులైనారు. ఈ మేరకు మంగళవారం బీఎస్పీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పానుగంటి ప్రవీణ్ కుమార్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు . ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ అబ్రహం లింకన్ , రాజేంద్రనగర్ అధ్యక్షుడు ఆదిరాళ్ళ శ్రీనివాస్, బి దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

**గండిపేట్ మండల బీఎస్పీ అధ్యక్షుడుగా జగ్గా దామోదర్ రావు నియామకం :**

గండిపేట్ మండలం బీఎస్పీ అధ్యక్షుడిగా బండ్లగూడ జాగీర్ ప్రాంతానికి చెందిన జగ్గ దామోదర్ రావు నియమితులైనారు . ఈ మేరకు ఆయనకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పానుగంటి ప్రవీణ్ కుమార్ నియామక పత్రాన్ని అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ పట్టిష్టత కోసం నూతనంగా నియమితులైన నాయకులు కష్టపడి పని చేయాలన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ ఎవరికి అవకాశం ఇచ్చిన వారి గెలుపు కోసం పని చేయాలన్నారు.



# ఈతకు వెళ్లి బాలిక మృతి

గద్వాల,ఏప్రిల్ 2(ప్రభాత ఉదయం) స్నేహితులతో ఈత కొట్టడానికి వెళ్లిన ఓ బాలిక మృతి చెందింది. ఈ విషాద ఘటన మంగళవారం ధరూర్ మండలంలోని గార్లపాడు గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన జమ్ములమ్మ నాగేంద్రం దంపతుల కూతురు మమత(11) మంగళవారం గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ బావిలో ఈతకు తన స్నేహితులతో కలిసి వెళ్లింది. ఈత కొడుతున్న సమయంలో మమత బావిలో నుండి ఎంతకీ రాకపోవడంతో స్నేహితులు గ్రామస్తులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న గ్రామస్తులు గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాన్ని వెలికితీశారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

# టమాటా బొలేరో బోల్తా



గద్వాల, ఏప్రిల్ 2(ప్రభాత ఉదయం)ధరూర్ మండలంలోని గద్వాల రాయచూరు ప్రధాన రహదారిపై మంగళవారం టమాటాలతో వెళ్తున్న బొలెరో వాహనం బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్ కు గాయాలు కాగ టామాటాలు నాశనమయ్యాయి. స్థానికుల కథనం మేరకు..ధరూర్ మండల కేంద్రానికి చెందిన గోవిందు అనే డ్రైవర్ ధరూర్ లో రైతుల వద్ద సేకరించిన టమాటాలను బొలేరో వాహనంలో గద్వాలకు తరలిస్తున్న క్రమంలో ధరూర్ పారుశ్చర్ల స్టేజ్ మద్య అదుపుతప్పి బొల్తా పడటంతో ఈ ఘటన చోటు చేసుకుంది.

# జర్నలిస్టులపై దాడికి పాల్పడితే సహించేది లేదు

## ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా వెంటనే తీసుకోవాలి...

### కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



కూకట్‌పల్లి, ఏప్రిల్ 2 (ప్రభాత ఉదయం) ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో మీడియా ప్రతినిధులపై దాడిని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బండి రమేష్ ఖండించారు. సోమవారం ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో మల్కాజ్గిరి పార్లమెంటు నియోజవర్గ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ బాధితులు తిప్పారపు సంపత్ తన గోడు వెల్లబోసుకునేందుకు పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమయంలో ఈటెల రాజేందర్ అనుచరులు పెద్ద ఎత్తున ప్రెస్ క్లబ్ లోకి చొరబడి సంపత్ పై దాడి చేయడంతో పాటు మీడియా సమావేశాన్ని కవర్ చేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులపై దాడి చేయడం బాధాకరమని బండి రమేష్ అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండి ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లే జర్నలిస్టులపై దాడి చేయటం దారుణమన్నారు. ఇలాంటి సంఘటన భవిష్యత్తులో పునరావృతం కాకుండా బాధ్యులపై కేసులు పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని బండి రమేష్ పోలీసులను కోరారు.

# వాహనాల తనిఖీలో రూ.11,54,200 నగదు సీజ్



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

గద్వాల,ఏప్రిల్ 2(ప్రభాత ఉదయం) జిల్లాలోని వివిధ చెక్ పోస్టుల దగ్గర నిర్వహించిన వాహనాల తనిఖీల్లో ఎలాంటి రశీదులు లేని రూ.11,54,200 నగదును పోలీసులు సీజ్ చేసినట్లు జిల్లా ఎస్పి రితిరాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ లో భాగంగా జిల్లాలో సరిహద్దు చెక్ పోస్టులలో పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఉండవల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పుల్లురు చెక్ పోస్టు దగ్గర పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో ఎలాంటి రశీదులు లేని రూ.11లక్షల నగదు, అలాగే కేటిదొడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో నందిన్నె చెక్ పోస్టు దగ్గర జరిపిన వాహన తనిఖీల్లో రూ.54,200 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పి పేర్కొన్నారు. సీజ్ చేసిన నగదును పంచనామా అనంతరం జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసెల్ కమిటీకి అప్పగించడం జరుగుతుందన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లా పరిధిలో ఎవరైన రూ.50 రూపాయలకు మించి ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదని ఒక వేళ తీసుకెళ్తే తగిన రశీదులు ,పత్రాలు వాటి వివరాలు వెంట తీసుకెళ్ళాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.



షేక్‌పేట్ ట్యాంకర్ల ఫిల్లింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి

# నగర ప్రజలకు మంచినీటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు

## జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి

### ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ల ఆకస్మిక తనిఖీ

హైదరాబాద్, ఏప్రిల్ 2(ప్రభాత ఉదయం) జలమండలి పరిధిలో ఉన్న పలు ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్లను ఎండీ సుదర్శన్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగళవారం మణికొండ, నేతాజీ పార్క్, షేక్ పేట్ ఫిల్లింగ్ స్టేషన్లను ఎండీ మంగళవారం తనిఖీ చేశారు. జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ నుంచి వచ్చిన తాత్కాలిక డ్రైవర్ల సేవల్ని వినియోగించుకోవాలని సూచించారు. రాత్రి సమయాల్లో వీలైనంత ఎక్కువగా వాణిజ్య నీటి అవసరాల ట్రిప్పులు సరఫరా చేస్తే.. పెండెన్సీ లేకుండా చూసుకోవచ్చు అన్నారు. ట్యాంకర్ బుకింగ్, డెలివరీ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. బుకింగ్ టైమింగ్స్, ఏ సమయానికి డెలివరీ ప్రారంభిస్తున్నారు? అనే విషయాలు కనుక్కున్నారు. ట్యాంకర్ డెలివరీకి సంబంధించిన ఇన్ అండ్ ఔట్ లాగ్ బుక్స్ పరిశీలించారు. ఫిల్లింగ్ స్టేషన్లలోని సీసీ కెమెరాలు సక్రమంగా పని చేస్తున్నాయో లేదో పరిశీలించారు.

**ట్యాంకర్ బుకింగ్, సరఫరా సరళి**

ఈ ఏడాది మార్చి నెలలో మొత్తం లక్షా 69 వేల ట్యాంకర్ల నీరు సరఫరా చేశాం. మార్చి 1న వచ్చిన ట్యాంకర్ బుకింగ్ సంఖ్య 4588 ఉందన్నారు. ఇదే నెల చివరి నాటికి అనగా 31వ తేదీ నాటికి ఈ సంఖ్య 6280. అంటే నెల చివరి నాటికి సుమారు 1700 ట్రిప్పులు అదనంగా సరఫరా చేశామ న్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని.. ట్యాంకర్ డిమాండ్ ని అంచనా వేసి జలమండలి ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. అందులో ట్యాంకర్లు, డ్రైవర్ల సంఖ్య పెంచుకోవడం.. 3 షిఫ్టుల్లో పని చేయడం, రాత్రి వేళల్లో షిఫ్ట్ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమిచండం, అదనపు ఫిల్లింగ్ స్టేషన్లు, వాటర్ ఫిల్లింగ్ పాయింట్స్ తదితర చర్యలు చేపట్టింది.గతేడాది మార్చిలో 79వేల ట్యాంకర్లు బుకింగ్ కాగా.. ఈ ఏడాది మార్చిలో మొత్తం 6280 ఉందన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.